

సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 10 । డిసెంబర్ । 2023


దానం నాగేందర్
ఖైరతాబాద్


తలసాని శ్రీనివాస్ యాదవ్
సనత్‌నగర్


కేపీ వివేకానంద్
కుత్బుల్లాపూర్


ఆరికెపూడి గాంధీ
శేరిలింగంపల్లి





అమరులారా.. మన్నించండి!

తెలంగాణ ఉద్యమంలో అమరుల పాత్ర ఎనలేనిది.. ఎన్నటికీ మరువలేనిది. అది ఏ సందర్భమైనా.. ఏ నేపథ్యమైనా.. ఏ సన్నివేశమైనా. వారి స్మరణ లేకుండా ఏ ఒక్కరూ ముందుకు సాగలేదు. వారి ఉద్యమ గుర్తుగా గన్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన అమర వీరుల స్తూపం ఏ అలంకరణకూ నోచుకోకుండా బోసిపోయింది. ఎన్నికల సందర్భంగా అమరుల త్యాగాలకు జైకొట్టిన ఆయా పార్టీలు.. ఫలితాలొచ్చాక ఏమాత్రం పట్టించుకోలేదు. ఒకప్పుడు పుష్పాలంకరణల మధ్య ఘనంగా నివాళులు అర్పించిన నేతలను, నాయకులను చూశాం. కానీ.. శనివారం ఇక్కడ భిన్నమైన దృశ్యం కనిపించింది. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసే ముందు.. ఆ తర్వాత ఆయా పార్టీల నేతలు వచ్చి నివాళులు అర్పించారు. అమరవీరుల స్తూపానికి ఒకే ఒక పూల దండ మాత్రమే కనిపించింది. ఏ శోభా లేకుండా కళావిహీనంగా మారింది. అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి ఒకింత ఆవేదన వెలిబుచ్చారు. ఔరా.. ఎందుకిలా? అని విస్మయం వ్యక్తం చేశారు. – సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్


అమర వీరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు


అమరుల త్యాగాలను స్మరించుకుంటున్న బీఆర్‌ఎస్ శాసన సభ్యులు, నేతలు


అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న బీజేపీ ఎమ్మెల్యేలు, నాయకులు



..అనే నేను

కొలువుదీరిన కొత్త ఎమ్మెల్యేలు


ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

రాష్ట్రంలో కొత్త శాసన సభ కొలువుదీరింది. శనివారం అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. నగరానికి చెందిన సికింద్రాబాద్, గోషామహల్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, రాజాసింగ్ మినహా మిగతా ఎమ్మెల్యేలు ప్రమాణం చేశారు.


చామకూర మల్లారెడ్డి
మేడ్చల్


బండారి లక్ష్మారెడ్డి
ఉప్పల్


కాలేరు వెంకటేశ్
అంబర్‌పేట్


గూడెం మహిపాల్‌రెడ్డి
పటాన్‌చెరు


సబితా ఇంద్రారెడ్డి
మహేశ్వరం


ప్రకాశ్ గౌడ్
రాజేంద్రనగర్


దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
ఎల్బీ నగర్



ముఠా గోపాల్
ముషీరాబాద్


మర్రి రాజశేఖర్‌రెడ్డి
మల్కాజిగిరి


లాస్య నందిత
కంటోన్మెంట్



మాగంటి గోపీనాథ్
జూబ్లీహిల్స్


మాధవరం కృష్ణారావు
కూకట్‌పల్లి


మహ్మద్ మోబిన్
బహదూర్‌పురా


మేరాజ్ హుస్సేన్
యాకత్‌పురా


కౌసర్ మొయినుద్దీన్
కార్వాన్


బలాల
మలక్‌పేట్


జుల్ఫికర్ అలీ
చార్మినార్


మాజిద్ హుస్సేన్
నాంపల్లి

ఖుషీ.. ఆర్టీ'షి'

గ్రేటర్‌లో జీరో ఫ్రీ టికెట్ హుషార్


ట్యాంక్‌బండ్ వద్ద ఆర్టీసీ బస్సులో వెళ్తూ ఫ్రీ టికెట్ చూపిస్తున్న ప్రయాణికురాలు



- ఉత్సాహంగా మహిళల ఉచిత ప్రయాణం
- మొదటి రోజు 5 లక్షల మంది జర్నీ
- గుర్తింపు కార్డులు లేకపోయినా అవకాశం
- జిల్లాలకు వెళ్లే బస్సుల్లో అనూహ్య స్పందన
- నగర శివార్లలో పెరిగిన ప్రయాణికుల రద్దీ

సాక్షి, సిటీబ్యూరో: ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం శనివారం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో.. గ్రేటర్‌లో తొలిరోజు లక్షలాది మంది మహిళలు, విద్యార్థినులు, బాలికలు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. మొదటి వారం రోజులు ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోయినా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించడంతో మహిళా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బంది లేకుండా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించారు. రెండో శనివారం కావడంతో విద్యార్థినుల రద్దీ ఎక్కువగా కనిపించలేదు. నగర శివారు ప్రాంతాల నుంచి సిటీలోకి వచ్చే బస్సుల్లో, హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాలకు వెళ్లే దూరప్రాంత ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మధ్యాహ్నం నుంచి మహిళా ప్రయాణికుల రద్దీ కనిపించింది. ఉచితంగా ప్రయాణం చేసే సదుపాయం కల్పించడంతో చాలా మంది మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని కోరారు. మరోవైపు పథకం అమల్లోకి రావడానికి అరగంట ముందు బస్సెక్కిన కొందరు మహిళలు మాత్రం చార్జీలు చెల్లించాల్సి వచ్చింది. ఉచిత ప్రయాణ సదుపాయం కోసం ప్రత్యేకంగా ముద్రించిన 'మహాలక్ష్మి ఉచిత ప్రయాణ టికెట్లను' కండక్టర్లు ప్రయాణికులకు అందజేశారు. కొన్ని మార్గాల్లో జిల్లాలకు వెళ్లే బస్సుల్లో ఎలాంటి టికెట్లు ఇవ్వకుండానే అనుమతించారు.

అనూహ్య స్పందన..

- మొదటి రోజు గ్రేటర్ పరిధిలోని అన్ని డిపోల్లో, మహాత్మాగాంధీ, జూబ్లీ, దిల్‌సుఖ్‌నగర్, కోఠీ తదితర బస్‌స్టేషన్‌లలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎల్బీనగర్, ఉప్పల్, మెహిదీపట్నం వంటి కూడళ్లలో ఆర్టీసీ సిబ్బంది ఉచిత ప్రయాణానికి మహిళలను ఆహ్వానిస్తూ ప్రత్యేక అనౌన్స్‌మెంట్లు కూడా చేశారు. శనివారం నగరంలోని వివిధ డిపోల పరిధిలో సుమారు 40 శాతం మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు అంచనా. ప్రతిరోజు 12 లక్షల మంది మహిళలు, విద్యార్థులు సిటీ బస్సుల్లో ప్రయాణం చేస్తారు. ఈ క్రమంలో మొదటి రోజు 5 లక్షల మందికి పైగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.
- ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణ సదుపాయం ఉన్న సంగతి తెలిసిందే. ఈ రెండు కేటగిరీలకు చెందిన బస్సులు సుమారు 2000కు పైగా ఉన్నాయి. వీకెండ్ కావడంతో సాయంత్రం ప్రయాణికుల రద్దీ పెరిగింది. వివిధ మార్గాల్లో ఎయిర్‌పోర్టుకు నడిచే పుష్పక్, మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు సాధారణ రద్దీతోనే నడిచాయి. ఈ బస్సుల్లో మహిళా ప్రయాణికులు యథావిధిగా చార్జీలను చెల్లించి రాకపోకలు సాగించారు. ఘట్కేసర్, బోడుప్పల్, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, బీహెచ్ఈఎల్, పటాన్‌చెరు, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఈసీఐఎల్, కుషాయిగూడ, నాగారం, రాంపల్లి, కీసర, మేడ్చల్, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ కనిపించింది.


ఎంజీబీఎస్ వద్ద సిటీ బస్సులో మహిళా ప్రయాణికుల ఉత్సాహం

కండక్టర్లకు కాసింత ఉపశమనం..

మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడంతో కండక్టర్లపై పని భారం తప్పింది. బస్సుల్లో ముందువైపు ప్రవేశ ద్వారంపై పెద్దగా దృష్టి సారించాల్సిన అవసరం లేకుండాపోయింది. వెనుక వైపు నుంచి బస్సెక్కే పురుషులకు మాత్రమే టికెట్లు ఇవ్వడంతో సగానికి పైగా పని భారం తప్పిందని పలువురు కండక్టర్లు తెలిపారు. బస్సులో ఈ చివరి నుంచి ఈ చివరి వరకు ప్రతి స్టేజీ వద్ద తిరగాల్సిన అవసరం తప్పిందని పేర్కొన్నారు.

ఉచితం మంచిదే..



హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లాలంటే చార్జీల భారం ఎక్కువే, ఉచిత ప్రయాణం వల్ల ఆ భారం తప్పింది. చాలా సంతోషం. ఈ పథకాన్ని సమర్థంగా కొనసాగించాలి. – శోభ, ఖమ్మం



భారంగా మారొద్దు

మహిళలకు ఉచిత ప్రయాణ భారం తిరిగి ప్రజలపై పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణ పరిష్కారానికి కృషి చేయాలి – సృజన, న్యాయవాది



విద్యార్థినులకు ఊరట

రూట్‌పాస్‌లు, డిస్ట్రిక్ట్ పాస్‌లతో కొన్ని ప్రాంతాలకే పరిమితం కావాల్సి వచ్చేది. హైదరాబాద్‌లో కంటే గ్రామీణ ప్రాంతాలకు చెందిన అమ్మాయిలకు ఇదెంతో ప్రయోజనం. – లక్ష్మీపూజిత



ఆటోవాలాకు తీరని నష్టం

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం సంతోషకరమే. కానీ.. ఆటోలు కిరాయికి తీసుకొని నడుపుకుంటున్న వారికి నష్టమే. ప్రభుత్వం ఆటోవాలాకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.
–జగన్, ఆటోడ్రైవర్, చాంద్రాయణగుట్ట



నెలకోసారైనా పుట్టింటికి వెళ్లొచ్చు

ఈ స్కీం చాలా బాగుంది. ఎప్పుడైనా పుట్టింటికి వెళదామంటే వందలాది రూపాయలు ఖర్చు అవుతోంది. ఇకపై కనీసం మూడు నెలలకోసారైనా పుట్టింటికి వెళ్లి రావచ్చు.
– విజయ, గృహిణి

వెలుగుల ఊరట!



- గ్రేటర్‌లో 40 లక్షల మందికి 'గృహలక్ష్మి'
- 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితం
- నెలకు రూ.200 కోట్లకుపైగా భారం
- వంద రోజుల్లో అమలుకు డిస్కం కసరత్తు

సాక్షి, సిటీబ్యూరో: ఆరు గ్యారంటీల హామీ ల్లో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి, చేయూత పథకాలను అమల్లోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా గృహలక్ష్మి పథకంపై దృష్టి సారించింది. నెలకు 200 యూనిట్లలోపు వాడే గృహ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వంద రోజుల్లో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈ మేరకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కసరత్తు ప్రారంభించింది. ఈ పథకం అమల్లోకి వస్తే గ్రేటర్ జిల్లాల పరిధిలో సుమారు 40 లక్షల మంది వినియోగదారులకు నెలవారీ విద్యుత్ బిల్లుల నుంచి ఊరట లభించే అవకాశం లేకపోలేదు.

జనవరి లేదా ఫిబ్రవరి నుంచి..

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో తొమ్మిది సర్కిళ్లు ఉన్నాయి. వీటి పరిధిలో 58 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గృహ విద్యుత్ కనెక్షన్లు 52 లక్షల వరకు ఉండగా.. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే గృహ వినియోగదారులు సుమారు 40 లక్షల వినియోగదారులు ఉన్నట్లు అంచనా. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఆమేరకు శనివారం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ (ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్) బస్సుల్లో ఉచిత ప్రయాణం సహా చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయాన్ని రూ.10 లక్షలకు పెంచి, ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించింది. ఇప్పటికే రెండు కీలక హామీలను నెరవేర్చిన ప్రభుత్వం.. తాజాగా గృహలక్ష్మిపై దృష్టి సారించినట్లు తెలిసింది. జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ఈ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురాబోతున్నట్లు సమాచారం.

అధిక ఆదాయం ఆ వర్గాల నుంచే..

గ్రేటర్ జిల్లాల పరిధిలో రోజుకు సగటున 55 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగమవుతోంది. దీనిలో 40 శాతం విద్యుత్ అవసరాలకే వినియోగిస్తున్నారు. మెజారిటీ విద్యుత్ వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక అవసరాలకే ఖర్చవుతోంది. సంస్థకు అధిక ఆదాయం కూడా ఆ వర్గాల నుంచే లభిస్తోంది. ఇదిలా ఉంటే.. గృహ, పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల నుంచి బిల్లుల రూపంలో నెలకు (సాధారణ రోజుల్లో) రూ.900 కోట్ల వరకు రెవెన్యూ వస్తోంది. వేసవిలో ఈ బిల్లులు రూ.1200 కోట్ల వరకు వసూలవుతోంది. ప్రభుత్వ ఉచిత విద్యుత్ హామీతో సంస్థపై నెలకు రూ.200 కోట్లకుపైగా భారం పడనుంది. ఈ పథకం కింద తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వంపై ఏటా రూ.3,431 కోట్లకు పైగా భారం పడనుందని అంచనా. దీనిలో సింహభాగం రూ.2,400 కోట్లకుపైగా భారం గ్రేటర్ నుంచే పడనుంది.


భారమేమీ కాదు..

ఇప్పటికే పీకల్లోతు నష్టాల్లో కూరుకు పోయిన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు ఈ ఉచిత విద్యుత్ పథకం పెద్ద గుదిబండగా మారనుందనే చర్చ కూడా సర్వత్రా జరుగుతోంది. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల భవిష్యత్తులో సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారనుందనే వాదన కూడా లేకపోలేదు. నిజానికి టెక్నికల్, కమర్షియల్, ఇతర అంతర్గత నష్టాలను అధిగమించడం ద్వారా ప్రభుత్వం పేద, మధ్యతరగతి గృహ వినియోగదారులకు సమర్థంగా ఉచిత విద్యుత్‌ను ఇవ్వొచ్చు. జవాబుదారీతనంతో, నిజాయితీగా పని చేసే ఇంజినీర్లకు కీలకమైన ఫోకల్ పోస్టుల్లో కూర్చోబెట్టడం, టెక్నికల్, కమర్షియల్ నష్టాలను తగ్గించుకోవడం వల్ల సంస్థపై కనీస భారం లేకుండా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

విన్నపాలు వింటారిక!

- బల్దియాలో త్వరలో ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజా దర్బార్‌కు యంత్రాంగం చర్యలు

సాక్షి, సిటీబ్యూరో: కోటిమందికి పైగా ప్రజలకు వివిధ రకాల సేవలందించే బల్దియాలో త్వరలో ప్రజా ఫిర్యాదుల్ని విననున్నారు. వారి విజ్ఞప్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు అధికారులు సిద్ధమవుతున్నారు. జీహెచ్ఎంసీలో ఫిర్యాదుల స్వీకరణకు కాల్‌సెంటర్ ఉన్నప్పటికీ, దాని సేవలపై ప్రజలు సంతృప్తిగా లేరు. కేవలం ఫోన్ ద్వారా సమస్య చెబితే ఆపరేటర్లు నమోదు చేసుకోవడం తప్ప వారి వేదన స్వయంగా అధికారులకు విన్నవించే పరిస్థితి లేదన్న అసంతృప్తి ప్రజల్లో ఉంది. జీహెచ్ఎంసీలో గతంలో ప్రతి సోమవారం 'ప్రజావాణి' పేరిట అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే వారు. వారి వేదనల్ని వినే వారు. పరిష్కారం కాకపోతే ప్రజలు మళ్లీ వచ్చే వారు. మూడేళ్ల క్రితం కోవిడ్ తరుణంలో ఆ కార్యక్రమాన్ని ఎత్తివేశారు. అనంతరం వివిధ యంత్రాంగాలు కోవిడ్ కారణంగా ఎత్తివేసిన కార్యక్రమాల్ని తిరిగి పునరుద్ధరించినప్పటికీ జీహెచ్ఎంసీ మాత్రం పునరుద్ధరించలేదు. ప్రజావాణి కార్యక్రమం అమలులో ఉన్న సమయంలోనూ గత పాలకమండలిలో మేయర్ సైతం వారానికోసారి 'ఫోన్-ఇన్' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల్ని నేరుగా వినేవారు. పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించేవారు. మేయర్ ఆదేశాలు కావడంతో అధికారులు పరిష్కారంలో జాప్యం చేసేవారు కాదు. కొత్త పాలకమండలి ఏర్పాటయ్యాక అటు ప్రజావాణి లేక, ఇటు ఫోన్-ఇన్ అందుబాటులో లేక ప్రజలు తమ సమస్యల్ని పాలకమండలికి కానీ, అధికారులకు కానీ నేరుగా విన్నవించుకునే పరిస్థితి లేకుండా పోయింది.



కొరవడిన జవాబుదారీతనం

- కాల్ సెంటర్ ఉందని చెబుతున్నప్పటికీ, ఫిర్యాదుల స్వీకరణ తప్ప పరిష్కారంపై జవాబుదారీతనం లేదు. సమస్య పరిష్కారం కానప్పటికీ, అయినట్లు పేర్కొంటున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులున్నాయి. ఈ నేపథ్యంలో, ఎన్నికల అనంతరం ప్రజావాణిని పునరుద్ధరించే యోచన ఉందని కొద్దిరోజుల క్రితం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. సీఎం క్యాంప్ కార్యాలయం నుంచే 'ప్రజాదర్బార్'లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. జీహెచ్ఎంసీ స్థాయిలోనే ప్రజల ఫిర్యాదుల్ని పరిష్కరిస్తే జీహెచ్ఎంసీకి సంబంధించిన సమస్యలపై ప్రజాదర్బార్‌లో కొంత తాకిడి తగ్గుతుందనే యోచనలో ఉన్నారు.
- ప్రజాదర్బార్‌కు అందే ఫిర్యాదుల్లో జీహెచ్ఎంసీకి సంబంధించినవి ఎక్కువ ఉంటే చెడ్డపేరు వస్తుంది. అధికారులేమీ పట్టించుకోవడం లేదనే విమర్శలు పెరుగుతాయి. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరితంగా తిరిగి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమాన్ని అమలులోకి తేవాలనే యోచనలో అధికారులున్నారు. అయితే.. పాత పేరు 'ప్రజావాణి'తోనే యథావిధిగా కొనసాగిస్తారా? లేక కొత్త ప్రభుత్వం ఏర్పాటైనందున కొత్త పేరుతో నిర్వహిస్తారా? అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఎటొచ్చీ నూతన సంవత్సరం నాటికి ప్రజల ఫిర్యాదులు స్వీకరించే వేదికను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలి

లక్డీకాపూల్: విద్యార్థులు సమాజాభివృద్ధికి పాటుపడాలని రెవరెండ్ బ్రదర్ డాక్టర్ ఎ.ఆంథోనిరెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం ఎవరికి వారుగా మంచి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. శనివారం అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పూణేకి చెంది సెయింట్ గాబ్రియెల్, ఫ్రాన్స్‌కి చెందిన మౌంట్ ఫోర్ట్ బ్రదర్స్ పూర్వ విద్యార్థుల సంఘాలు నిర్వహించారు. రెవరెండ్ బ్రదర్ జైకో గెర్వాసిస్ ప్రోవెన్షియల్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ షాజన్ ఆంథోని పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను ఉత్తేజపరిచే దిశగా సాగిన ఈ కార్యక్రమంలో ఖాజీపేట్, కడప, హైదరాబాద్, గోవా తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Distance Education 10th, Inter, Degree, P.G, Nagarjuna, SV, Y.V.U, University, Nios, Toss, Aposs, Guidelines, For B-Tech. Detained, Failed Students (KPHB). Contact: Aes 9515390685 / 9392054407. [H-788232]

MUSIC & DANCE

■ LIT Offers Basic Spoken English Course Evening Batch @ Habsiguda Call: 9811235123 [H-189630]

Real Estate

■ గుంటూరు చుట్టుపక్కల గోరంట్ల, లాం, నల్లపాడు, JKCరోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, కొప్పురావూరు,మంగళగిరి, తాడికొండ, రాజధానిలో అన్ని వెంచర్ ప్లాట్లు కొనబడును. 9948779955 [G-7970]

■ అన్ని రకాల లిటిగేషన్ ల్యాండ్స్ డీల్ చేస్తాము. నమ్మకమైన సర్వీసెస్ చేయబడును. Please Contact Mr. Jeelani. Ph: 7671886273. [HA-13214]

■ Wanted 1 Acre Commercial Land For Sale in Medchal, Gandi Maisamma, Shamshabad, Balapur, Sangareddy. Direct Owners Only. No Brokers Please. Ph: 9052130567. [HA-12578]

COMMERCIAL

■ Commi Building Ibrahim Nagar, Rd # 10, Banjarahils, 230 sq G+2 complete + 3rd slab, All sides setbacks, Lift Option. F/Sale urgently. Owners going abroad. Ph: 9966463786 [HA-12580]

FOR SALE

■ మొబైల్/స్మార్ట్ టీవీ కొనండి 60 గజాలు ప్లాటు ఉచితం. లేదా క్యాష్ బ్యాక్ ప్రతినెల 2500x12 నెలలు పొందండి. ఫైనాన్స్ కలదు. ఫోన్: 8333904456 [H-95795]

■ Coconut Milk Plant అమ్మబడును మరియు Milk Process Training ఇవ్వబడును. Cont: 9948615730/ 7396389843 [H-793548]

FLAT FOR SALE

■ Banjarahills opp TV9, Aurora Colony, Peaceful Location Deluxe 3BHK Occupation 2 Months what's up 9396540794, 9391366899 [H-12579]

■ 2BHK Flat for Sale 1122 sft West Face 2nd Floor Cupboards Lift Car Parking Available Kolhapet 9885202404 [HA-10978]

■ E/Facing 3BHK Flat 1900 Sft, Gardenia Towers Beside Deewan Dhaba, Pipe Line Road Near Suchithra Circle Ph: 7601098571 [H-189627]

■ Secunderabad Near AOC, Beside RK Puram Rythu Bazar, 2&3 BHK DLX Flats Occupation 1 Month, Community of 75 Flats, Ph: 9849529518, 9440148865 [HA-1818]

■ Affordable 1/2 BHK Flats 450 / 725 sft Nacharam, Near Habsiguda. Gated Community, Club House, Swimming Pool Must See. Call: 7702226063. [H-788020]

■ 1773 sqft flat (62 sqyd UDS) on flat No.401,3BHK, 4th floor 100%Vastu for sale at "RLP Splashing Meadows" apartment,Madeenaguda 9704440816 [HA-5722]

■ Chaitanyapuri Dilsukhnagar beside Geetha Hospital 1200 Sft Commercial flat for sale. Car parking. 85 Lakhs. Cont: 9248956845 [H-793536]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, North Facing, 3BHK New Flat, 12th Floor, 2435 Sft, Ready to Occupy, with All Amenities, 2 Car Parking. Ph: 9398810295 [HA-784]

HOUSE FOR SALE

■ Kothapet Near Astalaxmi Temple, Vasavi Colony G+3 Penthouse, 3 Floor, 7800 Sft Building for Sale. Ph: 8688383894 [H-793547]

■ Yapral: East facing, G+1 House (4 BHK - 3200 S.ft. Build-up area), Constructed in 215 Sq yards. Nr. Shaili Garden. ✆ 80089 76351 [B-2494]

■ Old Safilguda, Laxminagar Colony, 167 S/Y G+1 2BHK West Face. Cell: 9866962355, 9848186026 [HA-95782]

వ్యవసాయ భూమి అమ్మకం
- 38 ఎక॥ @ చింతపల్లి టౌన్ - సాగర్ రోడ్
- 15 ఎక॥ @ కొలనుపాక - వరంగల్ హైవే
- 13 ఎక॥ @ చిదురేపల్లి - శ్రీశైలం హైవే
- 13 ఎక॥ @ కొండ్ర బంక్లస్ - కల్వకుర్తి

ఓపెన్ ప్లాట్స్ వెంచర్లకు అనుకూలం
డైరెక్ట్ ఓనర్స్ మాత్రమే సంప్రదించండి
9963141319

BUILDING FOR SALE
Film Nagar, Road No:9, New Building For Sale
Each Floor one 3BHK East Facing Flat.
Parking + 5 Floors, Total 12,500 Sft.
9394837900
9963593377

■ Mehdipatnam St.Ann's College Road, 220 Sq.yds, Triplex, E/F, Villa, 10 Rooms, 8 Toilets, 3 Halls, Big Open sit out. 9160499640 [H-793555]

■ House for sale (G+2), 130.00 sqyds, having plinth area of 1265 sqft in ground, first, second floor in total 3795 sqft, with RCC roof situated at Press Colony, Mansoorabad, Saroor Nagar. Ph: 9704440816. [HA-5720]

■ House for sale (G+2) 100.0 sq. yds, with a plinth area of ground, first floor, second floor, having total area of 1734.0 sq. ft, situated at Peerzadiguda, Medipally, Ph:9704440816. [HA-5721]

LAND FOR SALE

■ Prime Rented Property For Sale. 10 Acres 1L sq.ft Built-up, Rs.8L Rent & 1100 Students Hostel Facility Rs. 32.5 Cr.Near Pharmacity, Yacharam, 20 Min from Ibrahimpatnam. 9030005128 [H-793559]

LEASE / RENT

■ Rampally, Near Pocharam, 2/3/4 BHK Villas Available For 24/7 Water, Power Backup Gated Community, Club House, Swimming Pool Live In Style. Must see. Call: 9866669768. [H-788021]

PLOT FOR SALE

■ విజయవాడ హైవే, వరంగల్ హైవే మరియు యాదగిరిగుట్టలలో HMDA, DTCP అప్రూవ్ లేఅవుట్‌లలో ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్: 7730884948 [H-793394]

■ Plot For Sale 578 Sqyds, Street No.2, Rayancha Housing Developers Layout Near Sri Vikas Concept School Peerzadiguda, Uppal. Contact: 8145556179, 8978907070. [H-788023]

■ Christmas Offer:Mumbai Highway Facing, DTCP & RERA Approved, Resi dential Villa Plots @SADASHI VPET, Clear title, Resale Assurance, Agents welcome. Ph:9381832150 [HA-933]

■ HMDA / DTCP / RERA Villa Plots for sale @ Adiballa 27K/yd, Tharamathipet 26K/yd, Nandi-Vanaparthy 11K/Yd, Kadathal 19K/yd. Ph: 8919129676 [H-189446]

Services

■ బ్యాంక్,ప్రైవేట్ సంస్థలలోతాకట్టుపెట్టిన బంగారంను మా డబ్బుతో విడిపించి ఇతర సంస్థలలో తక్కువ(83పైసలు)వడ్డీకి,ఎక్కువగ్రాము (4500) రేటుకు తాకట్టు పెట్టించబడును.8977044454. [T-1177877]

BORE WELLS

■ Saidurga Borewells 4.5 6.5 Drilling & Flesing wanted lady receptionist, Electrician, helpers. Ph: 9849120160 [H-193288]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ మా బిజినెస్‌లో ప్రతి 45 రోజులకి 10 లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీ రిటర్న్స్. ఫోన్: 9381867282 [HA-13215]

■ పెట్టుబడి పెట్టండి, అధిక లాభాలు పొందండి, మాది అతిపెద్ద రైస్, ఫుడ్, ఆయిల్, సూపర్ మార్కెట్ బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను. రోజు లారీ రైస్ అమ్మును, 38 వేలు లాభం, రిటైరైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్తగా వ్యాపారం పెట్టే వారు, బిజినెస్‌లో ఆసక్తి గల వారు డైరెక్ట్: 8008251356 [HA-1515]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-12520]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-788231]

■ రిటైర్డ్ ఉద్యోగస్తులకు శుభవార్త మీ పెట్టుబడి 5 yrsకు డబుల్, సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 7893576305. [H-193296]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12543]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Rao Bhanumati CH Ramarao W/o. Malladi Hari Prasad R/o. H.No. 5-43/15/80P, P.S.Rao nagar, Phase-II, Dammaiguda, Nagaram, Medchal - Malkajgiri Dist-500083, T.S., have Changed my name as Malladi Bhanu for all future purpose vide affidavit No.32AA 610601 Dt.07-12-2023 [H-787851]

OLD AGE HOME

■ నిఖిల్ వృద్ధాశ్రమం: టెలిఫోన్ కాలనీ, కొత్తపేట్, వృద్ధాప్యం, పక్షవాతం, వ్యాధులతో ఉన్న వారికి 24గం॥ ఆయా, అటెండర్, డాక్టర్ సదుపాయం. స్పెషల్ రూమ్స్ కలవు. 9182080282 [H-793560]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-788103]

MARRIAGE SERVICES

■ మాల 48/5'2" 1st మ్యారేజ్(తెల్లమచ్చల పూత) TS Govt 70K PM సొంతిల్లు ఉన్న వరునికి ఇంటర్ చదివిన, మధ్యతరగతి వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. Ph: 9505094217/ 9347086440 [H-788225]

■ మాల కట్నం ప్రసక్తి లేదు 49/5' 1st మ్యారేజ్ ప్రైవేట్ టీచర్ 1.10L PM, సొంతిల్లు ఉన్న వరునికి డిగ్రీ/పీజీ చదివిన 45 సం॥ 1st మ్యారేజ్ వధువు కావలెను. Ph: 9505094217/ 9347086440 [H-788234]

TOURS & TRAVELS

■ సాయి టూర్స్ ఫిబ్రవరి 8 కాశీ 9 నిద్రలు, అయోధ్య ఫిబ్రవరి 22 కేరళ గురువాయూర్ కొచ్చిన్ మున్నార్ త్రివేండ్రం 9848664831 [HA-10976]

■ సాయి టూర్స్: కర్ణాటక టూర్ JAN4, మహారాష్ట్ర టూర్ JAN21, అష్ట గణపతులు భీమశంకర్, షిరిడి, గుజరాత్ టూర్, Jan29 ఉజ్జయిని, సోమనాథ్, ద్వారకా 29Jan. 9848664831 [HA-10975]

■ 16/3 శ్రీలంక యాత్ర 7రో॥ *22/3 రామేశ్వరం యాత్ర 9రో॥ *25/4 కాశి, నేపాల్, ముక్తినాథ్ యాత్ర 13 రో॥ *మే,జూన్‌లో చార్‌దామ్, అమర్‌నాథ్ యాత్ర జంగం శ్రావణ్ స్వామి Ph: 9704841370, 9491010560 [HA-12560]

■ 14/12 నేపాల్ యాత్ర 8రో 20,500/- 27/12 న్యూఇయర్ సెలబ్రేషన్స్ in Nepal 8 రో 28,500/- టి+భో+వ # మా టూర్స్ 9493652100, 6304230161 [H-193298]

Wanted

■ ప్రముఖ డిజిటల్ ప్రెస్ లక్డీకాపూల్‌లో పని చేయుటకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగల లేడీ రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: 9848985031, 9966464609 [K-1185745]

■ ప్రముఖ హోంకేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-788108]

EXCITING OPPORTUNITY!
WE ARE HIRING! BIKERS/DELIVERY BOYS IN HYDERABAD
SALARY: UP TO 35,000/- to 45,000/-
040-45206109

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788224]

■ మా సంస్థకు P/F టైం వర్క్ కొరకు టెన్త్/ ఇంటర్/డిగ్రీ 50 మంది అభ్యర్థులు కావలెను. P/T-10K, F/T-22K వర్క్ ఫ్రమ్ హోమ్ *సందీప్‌కుమార్ ✆ 62814 66281 [B-181]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10thఆపైన చదివిన 20-30 సం.ల వయస్సు గల వారు కస్టమర్ల కొరకు , టెలికాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: హైదరాబాద్. ✆ 9281452836, 9281452837. [B-1255406]

■ సురక్షణ హోంకేర్ సర్వీస్, ఇంటి దగ్గర ఉన్న వృద్ధులు మంచాన ఉన్న వారికి సేవ చేయుటకు మా వద్ద ఫుల్‌టైమ్ వర్కర్స్ కలరు. Contact: 8121413440 [H-788163]

■ V.B. Johnson Lift కం॥లో పని చేయుటకు (తెలుగు, హిందీ, ఇంగ్లీషు) డిగ్రీ పైన లేడీ రిసెప్షనిస్టు, హెల్పర్స్ కావలెను. సంప్ర: 9177762495 [H-189628]

■ జూబ్లీహిల్స్‌లో ఉన్న Sentini ఆఫీస్‌లో పనిచేయుటకు డ్రైవర్ కావలెను. Call: 8096669114 [H-189629]

■ మార్కెటింగ్ Exe. కావలెను. కమీషన్ బేసిస్ రిటైర్డ్ ఉద్యోగులు (Govt/ Private) హైదరాబాద్‌లో ప్రాజెక్ట్‌లలో మార్కెటింగ్ చేయుటకు కావలెను. Ph: 7675812818 [HA-07382]

■ సిటీలో అగ్రస్ సేకరించు డాటా కలెక్షన్స్ MKTG, ఇంట్లోనే ఉండి రిసెప్షనిస్ట్, టెలికాలర్లు, DTP, సెల్ ఫోన్ టైపింగ్, యాంకర్లు, హెల్పర్స్, డ్రైవర్లు, సూ॥వైజర్, మేనేజర్లు, జీ॥15-20K, ఫ్రీ రూం మీల్స్. ఫోన్: 8688353190 [H-788164]

■ ట్రావెల్స్‌లో వర్క్ చేయుటకు 18 - 23 సం॥ లోపు బాయ్స్ (హెల్పర్స్) మరియు వంట వారు కావలెను. సంప్ర॥ 9440734701 / 7702108471. [H-788022]

■ మ్యారేజ్ బ్యూరోలో అనుభవం ఉన్న టెలికాలర్స్ కావలెను మహిళలకు మాత్రమే వయసు 30 to 45. సంప్ర: 8074119187. [HA-13211]

■ మల్కాజ్‌గిరిలో జ్యూట్ / కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెలనెలా జీతం+ బస్‌పాస్.ఫోన్: 9063771065. [HA-95784]

■ రామకృష్ణ గ్రూప్ (T.S.No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/ పేషెంట్ల సేవక, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు MF వర్కర్లు కావలెను. భో+వ+జీతం 15-21వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9515119570/ 9515108830 [H-793524]

■ Regal Quartz కంపెనీలో హైదరాబాద్ నందు పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్ర॥ ✆ 91000 66736. [O-192014]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-12542]

■ వంట, ఇంటి పని, పిల్లలు, వృద్ధులు, పేషెంట్ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788228]

■ శంషాబాద్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్ కావలెను. జీతం: 15,000 & సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. Qly: 10th, జీతం: 14,000 & వార్డ్ బాయ్స్ Ph: 6301439731/ 9885692860 [H-193346]

■ మెహిదీపట్నం-అత్తాపూర్ రోడ్డు, జ్యోతినగర్ నందు ఇంట్లో పనిచేయుటకు ఏ బాదర బందీలేని ఆడ పనిమనిషి వెంటనే కావలెను. గది ఇవ్వబడును. Ph: 9885890222 [H-193345]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PAPS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1266490]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్ వైజర్స్, లేడీ నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12568]

■ అమీర్‌పేట్, బేగంపేట్‌లో సెక్యూరిటీ గార్డ్స్ 12 గం॥ డ్యూటీ. జీ: 13 వేలు & సెక్యూరిటీ సూపర్ వైజర్స్ 12 గం॥డ్యూటీ, జీ: 15 వేలు. సంప్ర: 7032086797, 9949830907 [H-788019]

■ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్ నందు పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ కావలెను. Q: 10th P/F. వనస్థలిపురం చుట్టు ప్రక్కల వారికి ప్రాధాన్యత. ✆ 80195 94219. [B-788052]

■ యువకులకు ఉద్యోగ అవకాశం: Q: 10th, ఇంటర్, DEGREE PASS/ FAIL, FIXED SALARY, Age: 18 - 30 సం॥. సంప్ర: 9642615789. [H-193348]

SAGE SCHOOL (CBSE)
Uppal Road, Medipally
We are Hiring
HM's /Administrators/ Student Counselors Accountant
Passionate Teachers
for all classes & subjects including Preprimary, Art, Computer, PET .
Attractive salary
Walk-in-interview on 09/12/23 to 10/12/23 from 9AM to 3PM
Ph:9010802229
9908783168
hr@sageschool.edu.in

■ వంట మనిషి కావలెను ప్రముఖ కాలేజీలో పని చేయుటకు. జీతం 15 వేలు – 30 వేలు, నిజాంపేట్ రోడ్డు, JNTU దగ్గర. ఫోన్: 8500003437, 9502937699. [HA-30664]

■ రామకృష్ణ గ్రూప్ (A.P & న్యూఢిల్లీ No.1) శ్రీ మంతుల ఇండ్లలో వృద్ధుల / పేషెంట్ల సేవకు ఇంటి / వంట పని బేబీ కేర్ కొరకు 12/24 గం॥ల డ్యూటీకై M/F వర్కర్లు కావలెను భో+వ+జీతం 15 - 21 వేలు ఏజెంట్లకు 5000/- కమీషన్ వృద్ధుల / పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలం. ఫోన్: 9052671122 / 9133271122. [H-793545]

■ బాచుపల్లి, Hitam ఇంజనీరింగ్ కాలేజ్ కొరకు సెక్యూరిటీ గార్డులు (స్త్రీలు/పురుషులు) కావలెను. జాబ్ కోసం డైరెక్టుగా Hitam ఇంజనీరింగ్ కాలేజీలో సంప్రదించగలరు. mj. మూర్తి. 8849079995 / 7030482272. [HA-12572]

■ Redimix కాంక్రీట్ కంపెనీ కొరకు అనుభవం గల "సేల్స్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. మీ Resume ని jyothi.murthy65@gmail.comకి పంపించండి. m.j. మూర్తి. ఫోన్: 8849079995 / 7030482272. [HA-12573]

■ Chennai లోని ప్రముఖ యూనివర్సిటీ కొరకు Hyd ADM Office లో పని చేయుటకు టెలి కాలర్స్ & PRO'S, Consultants M/F కావలెను. Sly: 20K. Ph: 9000582531, 9121329617. [HA-12570]

■ MNC కంపెనీలో HR జాబ్స్ 30 రో॥ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. కెరీర్‌గ్యాప్ ఉన్నా వారికి ప్రాధాన్యత ఏదైనా డిగ్రీ. ఫోన్: 9032400240 / 8106678432. [H-788497]

■ ప్రముఖ ట్రేడర్స్ కొంపల్లిలో పని చేయుటకు కంప్యూటర్ బేసిక్ తెలిసిన లేడీ అకౌంటెంట్స్ మరియు ఆఫీస్ స్టాఫ్ కావలెను. Age: 23 to 30. ఫోన్: 8886585554. [H-793392]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ:18K Ph: 9160900024 / 9640400073. [H-793661]

■ Marketing Team Required For Rehabilitation Centre. Ph: 9346633032 [H-793558]

■ Wanted HR-OP. Managers. STENOS Ex-Servicemen, Supervisor Lady Gaurds. Office Boys (with Vehicle), Drivers House keeping, Cooks & Barbers (Army Canteen on out sourcing), Multi Task to Work in Rayadurgam, Uppal, Sec-Bad, Old Alwal. Email: mktg.sec.2011@gmail.com. 9440050036/ 7569783139 [H-793629]

■ Job Only For Females TeleCalling + Computer Operator Q: 10th - Any Degree, SAL: 12000/- + Commission + Incentives Addl: OLD Alwal.Ph: 7093254181. [HA-788233]

■ Wanted Male and Female Non Teaching Staff Qualification Any Inter/ Degree/PG Age Limit 21 to 45 years and Male Cashiers Salary: Negotiable working Location: Dilshuknagar and Ameerpeta. Contact 8008651437 [G-4869]

■ Wanted Sales Executives & Delivery Boys Contact: Mackvin Pharma Jeedimetla. Ph Nos.: 9951212666, 8309064923. [HA-1572]

■ Requirement for 0-4 yrs experienced accountant and supervisor for civil work at Secunderabad 7093502324 [HA-95747]

FACULTY TEACHERS

■ Wanted Teachers physical science & Telugu Higher Classes attractive Salary Cont: Narsingi, Gandipet road, Hyd. Ph: 9704450568, 9989759916, 9603729216. [H-788493]

■ Req Bio.Science Teacher for 6-10th Class@Shanker Vidyalaya H.S., (Nr.Lalapet) BJR Nagar Malkajgiri - 8977644454, 9293771959 [HA-95788]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జరపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

మధురమైనది మాతృత్వం అనుభూతి

సాక్షి, సిటీబ్యూరో: ఒక మహిళగా, తల్లిగా మాతృత్వంలోని అనుభూతి ఎంత గొప్పదో తనకు తెలుసని, తాను దానిని ఆస్వాదించానని సినీ నటి స్నేహ అన్నారు. నగరానికి చెందిన ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని హోటల్ కాకతీయలో శుక్రవారం నిర్వహించిన బేబీస్ మీట్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లులుగా మారిన వారి వదనంలో సంతోషం చూడడం ఎంతో ఆనందంగా అనిపిస్తోందన్నారు. ఎన్నో సందేహాల అనంతరం సాఫల్యమైన మాతృత్వం ఎంతో అద్భుతమైనదని, ఒకేసారి 100 మంది తల్లుల్ని వారి ఒడిలోని బిడ్డల్ని చూడడం తనకు ఓ గొప్ప ఉత్సవంలా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల్ని ముద్దాడి తల్లులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయంగా పేరొందిన ఐవీఎఫ్ కన్సల్టెంట్ క్లినికల్ ఎంబ్రోలజిస్ట్ జేవియర్ హెర్రెరో, చైల్డ్ డెవలప్‌మెంట్ నిపుణులు డా.అమూల్య, ఫెర్టీ9 సిఇఒ వినేష్ గదియా, మెడికల్ డైరెక్టర్ డా.జ్యోతి బూడి తదితరులు పాల్గొన్నారు.





డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెల్పుతున్న సాఫ్ట్‌లైన్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ చెన్నూరి సత్య. – సాక్షి, సిటీబ్యూరో

కాంగ్రెస్ పాలనలోనే విశ్వకర్మీయులకు న్యాయం

పంజగుట్ట: తెలంగాణ వచ్చిన ఈ 10 సంవత్సరాల్లో విశ్వకర్మలు అనేక కష్టాలు పడ్డారని అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు శివపల్లి రాజేశం అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎ.వేణుగోపాలాచారితో కలిసి ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వకర్మలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్‌తో ఇప్పటి నుంచి ప్రజా పాలన మొదలయ్యిందని, కాంగ్రెస్ విశ్వకర్మలకు తప్పక న్యాయం చేస్తుందన్నారు.

మంత్రిమండలిలో బంజారాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

బంజారాహిల్స్: ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ మంత్రిమండలిలో బంజారా జాతి సభ్యుడికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పదిశాతంగా ఉన్న గిరిజనులు 7.2 శాతంగా ఉన్న బంజారా లంబాడి ప్రజలకు మంత్రివర్గంలో తప్పకుండా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కిషన్ రాథోడ్, సుమన్ నాయక్, సుభాష్ నాయక్, కృష్ణ నాయక్, భూక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

బంజారాహిల్స్: మహాలక్ష్మి పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోమారు నిరూపించిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఫిల్మ్‌నగర్‌లో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఇక ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా తిరగవచ్చునని, ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు ఎక్కువ శాతం పేదలు ఉపయోగించుకుంటారని వారికి ఎంతో మంచి పథకమని పేర్కొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విజయారెడ్డి



రోలర్ స్కేటింగ్ జట్టుకు శిక్షణ

సాక్షి,సిటీబ్యూరో : ఈ నెల 15 నుంచి చెన్నైలో తలపెట్టిన రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 61వ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్న తెలంగాణ జట్టుకు నగరంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ జట్టు శిబిరానికి కోచ్‌లు యాదయ్య, విఠల్, అబ్బాస్, దేవాన్ష్, ప్రేమ్, రాజు, శ్రీరామ్‌లు నేతృత్వం వహించారు.

నేడు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ మహాసభలు

పంజగుట్ట: దేశవ్యాప్తంగా గ్రామీణ వాతావరణం నుంచి వచ్చే న్యాయవాదుల కోసం పనిచేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మూడవ జాతీయ మహాసభలను ఆదివారం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ కరపత్రాన్ని అసోసియేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి విజయ్ డానియల్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసబ్ ట్యాంక్‌లోని జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహాసభలు నిర్వహిస్తామన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

సాక్షి, సిటీబ్యూరో: నిర్వీర్యంగా ఉన్న విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఇష్టకారుద్దీన్, ప్రధాన కార్యదర్శి రామసుబ్బారావు నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్లుగా టీచర్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, మధ్యలో నిలిచిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.


సీఎంను చూడాలని వస్తే దోచేశారు...

పోలీసులకు ఫిర్యాదు చేసిన బెల్జియం దేశస్తుడు

వెంగళరావునగర్: పుణ్యక్షేత్రాలు దర్శించి తెలంగాణ నూతన ముఖ్యమంత్రిని కూడా కలుద్దామని వచ్చిన బెల్జియం దేశస్తుడిని దుండగులు దోచుకున్న సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..బెల్జియం దేశానికి చెందిన సబిద్ సిల్వ అనే వ్యక్తి ఇటీవల తల్లిదండ్రులు మృతిచెందడంతో గోవాలోని మారిగో ప్రాంతానికి వచ్చి నివాసం ఉంటున్నాడు. కొద్దిరోజుల కిందట చెన్నైలోని గోల్డెన్ టెంపుల్‌తో పాటు రిషికేష్ తదితర ప్రాంతాలను సందర్శించాడు. మూడు రోజుల కిందట తన సోదరుడు తెలంగాణాకు నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవంత్ రెడ్డి నియమితులయ్యారని, ఆయనను కలవాలని మెయిల్ ద్వారా సూచించాడు. దాంతో 8వ తేదీన సికింద్రాబాద్‌లో దిగి అక్కడ నుంచి జూబ్లీహిల్స్‌లోని సీఎం ఇంటి వద్దకు చేరుకున్నాడు. సాయంత్రం 7 గంటలైనా సీఎంను కలిసే వీలు కలగకపోవడంతో మరో అరగంట తర్వాత రోడ్-45లో సికింద్రాబాద్ వెళ్లడానికి ఆటో ఎక్కాడు. మార్గమధ్యలో తన వద్ద ఇండియన్ కరెన్సీ లేవని, వాటిని మార్చి ఇస్తానని ఆటో డ్రైవర్‌కు చెప్పాడు. అందుకు సరేనని ఒప్పుకున్న ఆటోవాలా తన మిత్రులకు ఫోన్ చేసి విషయం చెప్పి.. మార్గమధ్యలో మరో ఇరువురిని ఎక్కించుకున్నాడు. రాత్రి 11 గంటలు దాటిన తర్వాత ఆటో యూసుఫ్‌గూడ జానకమ్మ తోట వద్ద నిలిపివేశారు. ముగ్గురు కలిసి సబిద్‌సిల్వపై పదునైన ఆయుధంతో దాడి చేశారు. అనంతరం అతని వద్ద ఉన్న డబ్బులు, ల్యాప్‌టాప్, ఫోన్, దుస్తులు లాక్కొని పారిపోయారు. దిక్కుతోచని సబిద్‌సిల్వ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దంపతుల హత్య కేసులో ముగ్గురి అరెస్టు

బంజారాహిల్స్: అప్పు తిరిగి ఇవ్వడంలో జాప్యం చేస్తున్నాడని ఆగ్రహానికి గురై..దంపతులను దారుణంగా హత్యచేసిన ముగ్గురు నిందితులను ఫిల్మ్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఫిల్మ్‌నగర్ పోలీసులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫిల్మ్‌నగర్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ .. ఫాతిమా ఖాద్రీ దంపతుల హత్యకేసును ఛేదించి నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు మహ్మద్ అజ్గర్ నుండి ఖాద్రీ రూ.20 లక్షలు తీసుకున్నాడు. ఈ డబ్బులు తిరిగి ఇచ్చే విషయంలో ఖాద్రీకి, అజ్గర్‌కు మధ్య తీవ్ర గొడవ జరిగింది. దీంతో అజ్గర్ తన స్నేహితులు మహ్మద్ సమీర్, మహ్మద్ సల్మాన్‌తో కలిసి హత్యచేశారు. నవంబర్ 28న ఖాద్రీని మొదట కిడ్నాప్ చేసి హత్యచేసి గోతిలో పూడ్చిపెట్టారు. ఈ విషయం ఫాతిమా బయట పెడుతుందేమో అని నవంబర్ 29న ఆమె ఆసుపత్రి నుండి ఇంటికి రాకముందే లోనికి ప్రవేశించి ఇంట్లోకి రాగానే చున్నీతో ఉరివేసి హత్యచేశారు. మృతురాలి చెల్లి ఫిర్యాదు మేరకు హత్యకేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా నవీన్ కాలనీ, సత్యాకాలనీ ప్రాంతాల్లో 400 సీసీ కెమెరాలను పరిశీలించి ఎట్టకేలకు నిందితుల జాడను కనిపెట్టి అరెస్టు చేశారు. దంపతులను తామే హత్యచేశామని నిందితులు అంగీకరించారు. ప్రధాననిందితుడు అజ్గర్ హత్యచేసిన అనంతరం ముంబైకి పరారై ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి దాక్కున్నాడు. మణికొండలో మరో నిందితుడు మహ్మద్ సల్మాన్‌ను సీసీ కెమెరాల్లో గుర్తించి విచారించగా హత్య గుట్టు రట్టయ్యింది. ఇదిలా ఉండగా మృతురాలు ఫాతిమా రెయిన్‌బో ఆసుపత్రిలో డైటీషియన్‌గా పనిచేస్తుండగా, భర్త ఖాద్రీ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు గొర్రెల వ్యాపారం చేస్తాడని పోలీసులు తెలిపారు. ఖాద్రీని పూడ్చిపెట్టిన ప్రాంతంలో తవ్వకాలు చేపట్టి మృతదేహాన్ని వెలికితీసి మార్చురీకి తరలించారు. హత్యకు పాల్పడిన మహ్మద్ అజ్గర్, మహ్మద్ సమీర్, మహ్మద్ సల్మాన్‌ను రిమాండ్‌కు తరలించి ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన జుబేర్ అహ్మద్ ఖాద్రీ, ఫాతిమా (ఫైల్)